# అప్పుడో లెక్క..ఇప్పుడో లెక్క

- అధికార పార్టీలో వణుకు పుట్టిస్తోన్న నారాయణుడు
- మొన్నటి వరకు అభివృద్ధి మీదే ప్రసంగాలు
- అభివృద్ధితోపాటు.జగన్ సర్కార్‌పై విమర్శనాస్త్రాలు
- ప్రసంగాల్లో స్వరం మార్చిన నారాయణ
- రిటీ - భవిష్యత్ గ్యారెంటీతో ప్రజల్లోకి దూసుకెళుతున్న పొంగూరు నారాయణ



7


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక



తిరుపతి నెల్లూరు



శనివారం - ఫిబ్రవరి - 3 - 2024 పేజీలు 8


# అక్రమంగా గ్రావెల్ దందా..

# పట్టించుకునే నాధుడెవరు?

- కొన్ని రోజులుగా తవ్వకాలు సాగుతున్నా పట్టించుకోని అధికారులు.
- ప్రభుత్వ భూముల్లో అడ్డంగా తవ్వకాలు
- చోద్యం చూస్తున్న మూడు శాఖల అధికారులు
- కరిగిపోతున్న ఖనిజ సంపద.... రోజుకు లక్షల్లో దందా
- మాచవరం లో భారీ దోపిడీ
- ప్రభుత్వ ఆదాయానికి అడుగడుగునా తూట్లు
- ప్రభుత్వ భూములు, కొండవాలు ప్రదేశాల్లో యథేచ్ఛగా తవ్వకాలు
- ప్రైవేటు లేఅవుట్లు, ఇతర అవసరాలకు రవాణా
- భారీగా సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు
- తెరవెనుక ప్రజాప్రతినిధులు
- తమకేమీ పట్టదన్న రీతిలో అధికారుల తీరు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపణ

6



# పాకాల దశదిశ మారుస్తా.!

- అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపు అమ్మచెరువు పనులు ప్రారంభిస్తా...!!
- మహిళలు ఉపాధి కోసం గార్మెంట్ ఫ్యాక్టరీ నెలకొల్పుతా...!!
- రైతుల కోసం దామలచెరువులో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు !
- బిసిలు వేసిన పునాదులపై నిలబడ్డ పార్టీ టీడీపీ !
- జయహో బిసి సభలో "పులివర్తి నాని" భరోసా



**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** ఒక్క అవకాశం ఇస్తే పాకాల మండల దశదిశ మారుస్తానని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. శుక్రవారం పాకాల మండలం, ఊట్లవారిపల్లెలో జరిగిన జయహో బిసి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివర్తి నాని, జనసేన ఇన్చార్జి దేవర మనోహర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి బిసిలకు పెద్దపీట వేశారని తర్వాత నారా చంద్రబాబు నాయుడు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. బిసిలు వేసిన పునాదులపై నిలబడ్డ పార్టీ టీడీపీ అని గుర్తు చేశారు. పార్టీలో బిసిలకు పెద్దపీట వేసి వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించారన్నారు. ఆ తర్వాత నారా చంద్రబాబు నాయుడు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే దాన్ని వైసీపీ ప్రభుత్వం 24 శాతం తగ్గించిందన్నారు. ఆ పది శాతం రిజర్వేషన్లు కొనసాగి ఉంటే 16480

మిగతా 2 లో



## ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కమిటీ ఎంపిక..!!


**నాయుడు పేట ( ప్రశ్న న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కమిటీ ఎంపికను నాయుడుపేట సిపిఎం కార్యాలయంలో జిల్లా ప్రెసిడెంట్ జి.శ్రీధర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీజే డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర నాయకులు వలిగిలం గోపి,కోశాధికారి జే.తులసీరామ్ పాల్గొని కమిటీని ఎంపిక చేశారు.ఈ కమిటీలో సూళ్లూరుపేట నియోజకవర్గ యూనియన్ అధ్యక్షునిగా దొరవారిసత్రం విలేఖరి బందెల ఉదయ్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా నాయుడుపేట విలేఖరి దారాఅరుణ్, కోశాధికారి ఓజిలి విలేఖరి ఎస్.కె.రఫీ ని ఎంపిక చేశారు.అనంతరం రాష్ట్ర నాయకులు గోపి,జి.శ్రీధర్, కోశాధికారి తులసిరామ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడు తామని, అదేవిధంగా జర్నలిస్టుల పిల్లలు పాఠశాలలో చదువు కోవడానికి రాయితీ విషయం, అలాగే ప్రభుత్వం నుండి జర్న లిస్టులకు హౌస్ సైట్లు,హెల్త్ కార్డులును కల్పించే విధంగా ప్రణాళి కలు సిద్ధం చేస్తామని తెలియజేశారు.అంతేకాకుండా అక్రమం గా జర్నలిస్టులపై జరిగేదాడులను నిర్మూలించాలన్నారు.ఈ కార్య క్రమంలో ప్రజాశక్తి గూడూరు డివిజన్ ఇంచార్జ్ వెంకట్రావు, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కురుగొండ ధనలక్ష్మిని సన్మానించిన ఒట్టూరు కిషోర్ దంపతులు..!!



**నాయుడు పేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వైయస్సార్ కాంగ్రెస్ పా ర్టీ తిరుపతి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి, నాయుడుపేట ఎం పీ పీ కురు గొండ ధనలక్ష్మిని శుక్రవారం నాయుడుపేట ఎంపీపీ కా ర్యాలయంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యా దవ్ దంపతులు ఘనంగా సన్మానించారు. నాయుడుపేట ఎంపీపీ కురు గొండ ధనలక్ష్మి వైసిపి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా నియ మితులైన సందర్భంగా వైసిపి తిరుపతి జిల్లా ప్రధాన కార్యద ర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఒట్టూరు రాధా కిషోర్ యాదవ్, ఏఎంసి డైరెక్టర్ పట్టుకోట రఘులు కురు గొండ ధనలక్ష్మికి శాలువాలు కప్పి, పుష్ప గుచ్చాలు అందజే సి శుభాకాంక్షలు తెలియజే శారు.ఈ సందర్భంగా కురుగొం డ ధనలక్ష్మి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మిని కలిసినఎంపీడీవో ప్రేమ రాజ్ కుమార్



**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నాయుడు పేట నూతన ఎంపీడీవో గా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన ప్రేమ రాజ్ కుమార్ ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రేమ రాజ్ కుమార్ ఎంపీపీ ధనలక్ష్మికి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎం గోపాల్, ఆనంద్ తదితరులు ఉన్నారు.

# అశోక్ కుమార్ పాదయాత్రకు మద్దతు తెలిపిన మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ఇచ్చాపురం నుండి తిరుమల వరకు పాదయాత్ర చేస్తున్న అశోక్ కుమార్ నాయుడుపేట చేరుకున్న సందర్భంగా మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం స్థానిక టిడిపి నేతలతో కలిసి మద్దతు తెలియజేశారు.శుక్రవారం నాయుడుపేట పార్టీ కార్యాలయం నుండి తిరుమలకు బయలుదేరిన అశోక్ కుమార్ పాదయాత్రను మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం జండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు పెరంశెట్టి శ్రీరాం ప్రసాద్,నాయుడుపేట పట్టణ పార్టీ అధ్యక్షులు కందల కృష్ణా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి అశోక్ రెడ్డి,పెళ్లకూరు మండల పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య,పార్టీ యువ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, తెలుగు మహిళ జిల్లా ఉపాధ్యక్షురాలు సుగుణమ్మ, దాసరి సాధికార రాష్ట్ర కార్యదర్శి ఇమ్మిడి శెట్టి వెంకటేశ్వర్లు ,పార్టీ నాయకులు ప్రసాద్ నాయుడు, చిట్టేటి



చెంచయ్య, కాపులూరు చక్రపాణి,సులేమాన్, కావ్య కృష్ణా రెడ్డి, సుబ్బయ్య, గాంధీ, లక్ష్మీ ప్రసన్న, బల్లి ముత్యాలయ్య,సురేష్ నాయుడు,మునునూరు శ్రీనివాసులు , ఐటీడీపి గోపాల్ కృష్ణ, వాకిరి వెంకటేశ్వర్లు,చరణ్దితరులు పాల్గొన్నారు.

# పాకాల దశదిశ మారుస్తా.!

**మొదటి పేజీ తరువాయి :** పదవులు బిసిలకు దక్కేవన్నారు. తెలుగుదేశం పార్టీ 13 కార్పోరేషన్స్ ద్వారా 50 నుంచి 150 కోట్లు బడ్జెట్ ప్రవేశ పెడితే వైసీపీ ప్రభుత్వం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రూపాయి నిధులు విడుదల చేయలేదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపు అమ్మచెరువు పనులు ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు. నారా చంద్రబాబు నాయుడు కుప్పంలో మహిళలు ఉపాధి కోసం గార్మెంట్ ఫ్యాక్టరీ తీసుకువచ్చారని, అలాగే దామలచెరువులో కూడా మహిళల కోసం గార్మెంట్ ఫ్యాక్టరీ తీసుకువస్తానని చెప్పారు. నేంద్రగుంట, పెనుమూరు డబుల్ రోడ్డు, దామలచెరువు రోడ్డు మరమ్మతులు, మ్యాంగో నగర్ లో రైతుల విశ్రాంతి కోసం నివాస సముదాయాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. ఆసుపత్రి నిర్మించారు.. అయితే వైద్యులు లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పాకాల రైల్వే జంక్షన్ అభివృద్ధికి నోచుకోకపోవడం శోచనీయమన్నారు. అభివృద్ధి పరిస్తే పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. తుడా లో జరుగుతున్న అవినీతిపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరణ కోరితే ఇవ్వలేదన్నారు. తుడా నిధులను అందినకాడికి దోచుకుంటున్నారని ఆరోపించారు .2014లో గెలిచిన ఎమ్మెల్యే అధికారం లేక అభివృద్ధి చేయలేకపోయనని చెప్పారు. 2019లో గెలిచి పత్తా లేకుండా పోయారన్నారు. చెవిరెడ్డి కుటుంబ పాలనలా నా ఇంట్లో కుటుంబ పాలన ఉండదని మరో సారి స్పష్టం చేశారు. ఒక్క అవినీతికి పాల్పడినా పాకాల ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిలదీయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి కీ



నాలుగు పదవులు ఉంటే... 5 వేల కోట్లు అక్రమ సంపద కూడబెట్టుకున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లను ఇబ్బందులు పెట్టి కానుకలు ఇస్తున్నాడని... బట్టలు అంబాని ఇచ్చాడని.. ఆయన ఇచ్చేదంతా ప్రజల డబ్బున్నారు. ఎర్రచందనం ఇసుక, మఠం భూములు, గంజాయి అమ్మకాలతో విపరీతంగా సంపాదించిన ఆయన ఈసారి ఓటుకు 5 నుంచి 10 వేల రూపాయలు ఇస్తారన్నారు. ఓటుకు డబ్బులు ఇస్తే చాలనుకుంటున్న ఎమ్మెల్యే కు ఈసారి ఖచ్చితంగా ఓటర్లు బుద్ధి చెబుతారన్నారు.

# ప్రమాదభరితంగా నిరూపయోగ బావి

- **పట్టించుకోని యజమాని,అధికారులు**
- **మూగ జీవాల ప్రాణాలకు పొంచి వున్న ముప్పు**



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గూడూరు రూరల్ మండలం కందలి పంచాయతీ పరిధిలోని చెమిర్తి గ్రామం లో నిరూపయోగం గా ఉన్న వ్యవసాయబావి ప్రమాదభరితంగా ఉంది. గ్రామంలోని సర్వే నెంబర్ 98-9-%దీ% లో షుమారు 14 సెంట్లు విస్తీర్ణం లో గత 15 సంవత్సరాలుగా పురాతన వ్యవసాయబావి వుంది. ఈ బావిలో కంప చెట్లు పెరిగి ముళ్ల పొదలతో నిండి ఉంది.బావికి కనీసం రక్షణ కంచె కూడా లేకపోవడం తో పశువులు,మూగ జీవాలు బావిలో పడి ప్రాణాపాయానికి గురవుతున్నాయి. ఇదే విషయమై స్థల యజమాని దేరంగుల రత్నయ్యను అడిగినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రెవెన్యూ అధికారులైనా స్పందించి తగిన చర్యలు తీసుకుని ప్రమాదకరంగా ఉన్న బావిని పూడిపించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## నాయుడుపేట ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన ప్రేమ రాజ్ కుమార్



**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట ఎంపీడీవో గా ప్రేమ రాజ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు,అధికారులు సహకారం తో నాయుడుపేట మండల అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## ఓజిలి ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన కె. శ్రీనివాసులు



**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఓజిలి ఎంపీడీవో గా కె. శ్రీనివాసులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు,అధికారులు సహకారంతో ఓజిలి మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఆనంతరం సిబ్బంది ఎంపీడీవో ఘన స్వాగతం పలికి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి మోహన్,పంచాయతీ కార్యదర్శులు షేక్ రమేష్, సీనియర్ అసిస్టెంట్ రవీంద్రబాబు, ప్రసూన, జూనియర్ అసిస్టెంట్ , దిలీప్ కుమార్, రవి,సిబ్బంది, కార్యదర్శులు అధికారులు

## నారా భువనేశ్వరుని కలిసిన పనబాక భూలక్ష్మి



**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరానికి విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు మహిళా అధ్యక్షులు పనబాక భూలక్ష్మి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. పనబాక భూలక్ష్మి నారా భువనేశ్వరి కి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నారా భువనేశ్వరి ని కలిసిన టిడిపి నేత చింతల సతీష్ చంద్ర



**రేణిగుంట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని టిడిపి నేత చింతల సతీష్ చంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వెంట మాజీ మంత్రి డాక్టర్ పరసారత్నం ఉన్నారు.

# నాపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తా

\- సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు తనపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానని వైసిపి సిటీ అధ్యక్షుడు సన్నపురెడ్డి పెంచల రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు 2 దశాబ్దాల నుంచి తాను రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నానని, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిటీ అధ్యక్షుడిగా తన పేరును ప్రతిపాదన పంపి ఆమోదం పొందేలా కృషి చేశారని తెలిపారు. ఆదాల అందించిన సహకారానికి తన కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ కూడా సిటీ అధ్యక్షులుగా తనను నియమించేందుకు అంగీకరించి ఆమోదముద్ర వేయించారని వారికి ధన్యవాదాలు తెలిపారు.నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా నిరంతరం పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లంకా శివరామరెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ రెడ్డి, స్వర్ణ వెంకయ్య, పాలకీర్తి రవి, వేలూరు శ్రీధర్ రెడ్డి, రామిరెడ్డి, కొండేటి శివారెడ్డి, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సర్వే త్వరగా పూర్తి చేయండి



\- కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన కార్యక్రమంలో ప్రజలందరికీ అవగాహన కల్పించి, వివరాల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్లో కులగణన సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను అందుకోవడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని సూచించారు. అధికారుల పర్యవేక్షణలో కొన్ని సచివాలయాల పరిధిలో సెక్రటరీలు, వలంటీర్లు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ వివరాలను సేకరిస్తున్నారని కమిషనర్ ప్రశంసించారు. రేపటి లోగా అన్ని డివిజనుల్లో కులగణన కార్యక్రమం పూర్తి చేసి లక్ష్యాలను అందుకునేలా ప్రోత్సహించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఆలయంలో బాలాలయ స్థాపనకు పూజలు



**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శక్తి స్వరూపిణి ఆలయం శ్రీ ఏడు గంగమ్మల ఆలయ జీర్ణోద్ధారణ ఆధునీకరణ పనులు చేపట్టడానికి బాలాలయ పూజలు చేపట్టారు. ఆలయంలో కలశ పూజలను అర్చకులు వేద పండిత ఆధ్వర్యంలో శాస్త్ర యుక్తంగా నిర్వహించి, హోమ పూజలు జరిపారు. తదుపరి ప్రధాన కలశ జలాన్ని ఆలయ ఆవరణంలో వైభవంగా ఊరేగించి గంగమ్మ తల్లికి కలశ జలాలతో విశేష అభిషేకాలు జరిపారు. అనంతరం సంప్రదాయ పద్ధతిలో బాలాలయ పూజలను పేదోయుక్తంగా జరిపారు ఈ పూజా కార్యక్రమాల్లో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త అంజూరూ తారక శ్రీనివాసులు పాల్గొన్నారు దేవస్థానం ధర్మకర్త అంజూరూ తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఏడు గంగమ్మ ఆలయానికి 40 లక్షలతో ఆధునికరించి పలు సదుపాయాలు కల్పన తో ఆధ్యాత్మిక శోభ కలిగే విధంగా తీర్చిదిద్దుతామన్నారు ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు రమాప్రభ దేవస్థానం అధికారులు డిప్యూటీ ఈవో వెంకటసుబ్బయ్య దేవస్థానం ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్ ఉప ప్రధాన అర్చకులు దక్షిణామూర్తి దేవస్థాన అధికారులు సపతి కుమార్ వర్కింగ్ ఇన్స్పెక్టర్ సూర్యప్రసాద్ వేద పండితులు అర్ధగిరి పరిచారకులు చందు శర్మ, పట్టణ ప్రముఖులు అంజూరు బాలసుబ్రమణ్యం సున్నం మూర్తి భాస్కర్ ముదిరాజ్ జలకం కిషోర్ పాలమంగళం రవి దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో బీసీవై పార్టీలో చేరనున్న కందాటి రజనీకాంత్



**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** భారత చైతన్య యువజన పార్టీలో నాయుడుపేట మండలం మేనకూరు గ్రామానికి చెందిన కందాటి రజనీకాంత్ త్వరలో పార్టీలో చేరుతున్నట్టు ఆయన తెలిపారు. నాయుడుపేట ఆర్ అండ్ బి అతిథి గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో కందాటి రజనీకాంత్ మాట్లాడారు.2010 సంవత్సరంలో దివంగత నేత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో కాంగ్రెస్ పార్టీలో నాయుడుపేట మండలం అధ్యక్షులుగా పనిచేశానని తెలిపారు.అలాగే దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరుతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.ప్రతి ఏటా విద్యార్థులకు బుక్స్, పెన్నులను అందజేసినట్లు తెలిపారు.చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గానికి చెందిన బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ సమక్షంలో 200 మంది యువకులతో కలసి త్వరలో బిసివై పార్టీలో చేరుతున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. బీసీవై పార్టీలో చేరిన వారం రోజుల్లో సూళ్లూరుపేట నియోజకవర్గంలో బీసీవై పార్టీ కార్యాలయం ప్రారంభిస్తామని తెలిపారు.

## శివయ్య సన్నిధిలో సినీ నటుడు సత్య ప్రకాష్



**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునకు సినీ నటుడు సత్య ప్రకాష్ కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేశారు.వీరికి దక్షిణం గాలిగోపురం వద్ద శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మరియు స్వాగతం పలికారు స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేశారు అనంతరం దక్షిణామూర్తి వద్ద వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు వేద పండితులు మురళి ప్రసాద్ రాజా సూరి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరి ని కలిసి మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు జిల్లాలోని కలువాయి మండలం ,రాపూరు మండలం పర్యటనలో భాగంగా విచ్చేసిన నారా భువనేశ్వరి ని శుక్రవారం నిజం గెలవాలి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి పాశిం సునీల్ కుమార్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొన్నారు . వారివెంట పలువురు తేదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.



# సత్యవేడు వైసీపీ తెరపైకి కొత్తపేరు

- **పరిశీలనలోకి సీఐ ఆశీర్వాదం సతీమణి పుష్పలత పేరు**

**సత్యవేడు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సత్యవేడు నియోజకవర్గంలో వైసిపిలో మరో పేరు తెరపైకి వచ్చింది. వైసిపి అధిష్టానం బుధవారం విడుదల చేసిన ఐదవ జాబితాలో గంగాధర్ నెల్లూరుకు చెందిన నూక తోటి రాజేష్ పేరును అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే .అయితే నియోజకవర్గంలో గత రెండు రోజుల నుంచి నెలకొన్న తాజా రాజకీయ సమీకరణాల నేపథ్యంలో ఆ పార్టీ అధిష్టానం మరో అభ్యర్థిని రంగంలో దింపేందుకు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం.ఇందులో భాగంగా ఇదివరకే సత్యవేడు నాగలాపురం మండలంలో ఎస్ఐగా పని చేసి, ప్రస్తుతం పూతలపట్టు సిఐ గా విధులు నిర్వహిస్తున్న ఆశీర్వాదం సతీమణి పుష్పలత పేరు అధిష్టానం



పరిశీలిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. వాస్తవానికి పుష్పలత 2019 ఎన్నికల్లోనే అభ్యర్థిత్వాన్ని ఆశించారు. అయితే అప్పట్లో నియోజకవర్గంలో మెజార్టీ నాయకత్వం ఆదిమూలం వైపు మొగ్గు చూపడంతో.అధిష్టానం ఆదిమూలం అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది.ఈసారి ఎన్నికల్లో కూడా ఆమె అభ్యర్థిత్వం కోసం గట్టి ప్రయత్నాలే చేశారు. అయితే తొలుత గురుమూర్తిని, తర్వాత రాజేష్ అభ్యర్థిత్వన్నీ అధిష్టానం ఖరారు చేసినా.ప్రస్తుతం నియోజకవర్గంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో అభ్యర్థి మార్పు మళ్లీ అనివార్యమైనట్టు తెలుస్తోంది.

దీంతో పుష్పలత పేరును ఖరారు చేసేందుకు అధిష్టానం దాదాపుగా నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. పైగా అధిష్టానం పెద్దల ఆశీస్సులు మెండుగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానిగా, మహిళా సంఘం అధ్యక్షురాలిగా ఉమ్మడి జిల్లా ప్రజలకు పుష్పలత సుపరిచితురాలు కావడం గమనార్హం.

## ఎమ్మెల్యే కిలివేటి, ఎంపీపీ అల్లూరును కలిసిన సూళ్లూరుపేట ఎంపీడీవో చంద్రమౌళి



**సూళ్లూరుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ఎంపీడీవో టి.చంద్రమౌళి నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈసందర్భంగా సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యని సూళ్లూరుపేటలోని వారి యొక్క క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సూళ్లూరుపేట ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవయ్య,ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి, ఎంపీడీవో టి.చంద్రమౌళికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మంత్రి రోజాకు అమరావతి సెగ..!

### తిరుమలలో జై అమరావతి నినాదం.. అమరావతి ప్రాంత శ్రీవారి సేవకుల నుంచి ఎదురైన అనూహ్య ఘటన

***ఏపీ మంత్రి రోజాకు తిరుమల కొండపై నిరసన సెగ తగిలింది. శుక్రవారం ఉదయం రోజా తిరుమల వేంకటేశ్వరస్వామి వారి దర్శనం చేసుకున్నారు. అనంతర ఆలయం నుంచి బయటకు వచ్చిన తర్వాత%ొా% అమరావతి ప్రాంతం నుంచి వచ్చిన శ్రీవారి సేవకులు ఆమెను చుట్టుముట్టారు. ఆమెతో సెల్ఫీలు దిగుతూనే జై అమరావతి, ఏపీకి ఒకటే రాజధాని, వందేమాతరం అని నినాదాలు చేశారు. జై అమరావతి అని మీరు కూడా చెప్పండి అని రోజాను అడిగారు. అయితే.. రోజా చిరునవ్వులు చిందిస్తూన.శ్రీవారి సేవకు వచ్చి ఇదేంది?' అంటూ అక్కడి నుంచి ముందుకు సాగారు.***



**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్ ) :** మంత్రి రోజాకు అనూహ్య ఘటన ఎదురైంది. తిరుమల వేదికగా అమరావతి నినాదాలు వినిపించాయి.

మంత్రి రోజా శ్రీవారి దర్శనం చేసుకొనేందుకు తిరుమల వచ్చారు. దర్శనం తరువాత తిరిగి ఆలయం బయటకు వచ్చిన సమయంలో శ్రీవారి సేవకులుగా ఉన్న కొందరు అమరావతి అనుకూల నినాదాలు చేసారు. చేశారు. జై అమరావతి అని నినదించాలంటూ రోజాను శ్రీవారి సేవకులు కోరారు. దీంతో షాక్ అయిన రోజా శ్రీవారి సేవకు వచ్చి ఇదేంటి అంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఏపీలో ఎన్నికల వేళ తిరుమలలో అమరావతి అనుకూల నినాదాలతో మంత్రి రోజాను అడ్డుకొనే ప్రయత్నం జరిగింది. మంత్రి రోజా తరచూ శ్రీవారిని దర్శించుకుంటారు. ఈ ఉదయం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న తరువాత మంత్రి రోజా కు చేదు అనుభవం ఎదురైంది. స్వామి వారి దర్శనం చేసుకొని ఆలయం వెలుపలకు వచ్చిన రోజా వద్ద "జై అమరావతి" అంటూ శ్రీవారి సేవకులు నినాదాలు చేశారు. జై అమరావతి అని నినదించాలంటూ రోజాను శ్రీవారి సేవకులు కోరారు. శ్రీవారి సేవకు వచ్చి ఇదేంటంటూ మంత్రి రోజా వెళ్లిపోయారు. అయితే, శ్రీవారి సేవకులుగా ఉంటూ ఆలయ సమీపంలో ఈ నినాదాల పైన అధికారులు ఆరా తీసినట్లు తెలుస్తోంది. శ్రీవారి సేవకులుగా అమరావతి ప్రాంతానికి చెందిన వారు ఈ నినాదాలు చేసినట్లు చెబుతున్నారు. ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మూడు రాజధానుల వ్యవహారం తెర మీదకు వచ్చింది. ప్రస్తుతం ఈ వివాదం సుప్రీంకోర్టులో విచారణలో ఉంది. ఎన్నికల వేళ మూడు రాజధానుల వ్యవహారం రాజకీయ అంశంగా మారే అవకాశం కనిపిస్తోంది. అయితే, అనూహ్యాంగా తిరుమల వేదికగా అమరావతి నినాదాలు చేయటంతో మరోసారి ఈ అంశం వివాదాస్పదంగా మారుతోంది.

# ప్రతి బడి ఈడు పిల్లవాడు బడిలో ఉండేలా కృషి చేయాలి

- గృహ నిర్మాణంలో ప్రణాళిక బద్ధంగా పురోగతి సాధించాలి
- మాత శిశు మరణాలు తగ్గించేలా కృషి చేయాలి
- వైయస్సార్ సంపూర్ణ పోషణ అందరికీ అందేలా చూడాలి
- గ్రామ, వార్డు సచివాలయాలు ప్రజలకు విస్తృత సేవలు అందించాలి
- అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్. జి. లక్ష్మీషా

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** విద్యా శాఖ పై రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, కోట్ల రూపాయలు వెచ్చించి అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని ప్రతి బడి ఈడు పిల్లవాడు బడిలో ఉండేలా విద్యా శాఖ కృషి చేయాలని, గృహ నిర్మాణంపై రోజువారీ సమీక్షతో ప్రణాళికా బద్ధంగా పురోగతి సాధించాలని, మాతా శిశు సంక్షేమం, అభివృద్ధి శాఖ మాతా శిశు మరణాలను తగ్గించేలా, వారికి వై ఎస్ ఆర్ సంపూర్ణ పోషణ సక్రమంగా అందేలా చూడాలని, గ్రామ వార్డు సచివాలయాలు ప్రజలకు విస్తృత సేవలు అందించాలని పలు అంశాలపై సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీషా ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు ముందుగా విద్యా శాఖ, సర్వ శిక్ష అభియాన్, కేజీబివి, ఆదర్శ పాఠశాలలు, నాడు నేడు కింద చేపడుతున్న నిర్మాణాలు, మరమ్మత్తులు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా డి ఈ ఓ వి. శేఖర్ విద్యా శాఖ కార్యకలాపాలపై వివరించారు. జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద నాణ్యతగా అమలు కావాలని, ఇంటరాక్టివ్ ప్యానల్ బోర్డ్ ల ఏర్పాటుతో పాటశాలల్లో నూతన టెక్నాలజీ తో పిల్లలకు మంచి బోధన అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, విద్యార్థులకు ప్రభుత్వం బైజ్యూస్ ట్యాబ్ లు పంపిణీ చేయడం జరిగిందని, తద్వారా పిల్లలకు తరగతులు అయిపోయిన తర్వాత కూడా వారికి ఏమైనా సబ్జెక్ట్ పై



సందేహాలు ఉన్నా క్లారిఫై చేసుకునే అవకాశం ఉందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు చూడాలని తెలిపారు. నాడు నేడు ద్వారా పాఠశాలల రూపు రేఖలు పూర్తిగా మారిపోయాయని, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆధునిక హంగులతో రూపు దిద్దుకున్నాయని, పెండింగ్ నాడు నేడు పనులు సకాలంలో గడువు లోపు పూర్తి చేసేలా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు విద్య, బాలికా విద్యను ప్రోత్సహించేలా చర్యలు ఉండాలని, ప్రతి బడి ఈడు పిల్లవాడు బడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహ నిర్మాణ శాఖపై సమీక్షలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వేంకటేశ్వర రావు వివరిస్తూ నవరత్నాలు పేదలందరికీ ఇల్లు, గ్రామీణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చేపట్టిన 74706 గృహాలలో నేటివరకు 27240 గృహాలు పూర్తి అయ్యాయని, మిగిలినవి 73 శాతం పునాది మరియు ఆపై స్థాయిలో పురోగతిలో ఉన్నాయని తెలుపగా రోజువారీ సమీక్షతో పురోగతి సాధించాలని కలెక్టర్ సూచించారు. ఆప్షన్ 3 కేటగిరీ ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులు వారి ఇంటి నిర్మాణ స్థలం వద్ద జియో ట్యాగింగ్ తో ఫోటో దిగాల్సిన అవసరం ఎంతైనా ఉందని దానికొరకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐసిఐసిఐ అకౌంట్ ఓపెనింగ్ పెండింగ్ ఏమైనా ఉంటే వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ పై సమీక్షిస్తూ అంగన్వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నడిచేలా పర్యవేక్షించాలని, పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని, బాలింతలకు అందించాల్సిన వై ఎస్ ఆర్ సంపూర్ణ పోషణ, ఆరోగ్య పరీక్షలు, తదితరాలు వారికి సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మాతా శిశు మరణాలు లేకుండా ప్రతి గర్భిణికి ఆసుపత్రుల్లో ప్రసవం అయ్యేలా చూడాలని తెలిపారు. జువెనైల్ జస్టిస్ బోర్డ్ వివరాలపై సమీక్షిస్తూ రీహాబిలిటేషన్ వివరాలు అందుబాటులో ఉండాలని సూచించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, చిల్డ్రన్ హోమ్ చేపడుతున్న కార్యక్రమ పురోగతిపై సమీక్షించారు. మిషన్ వాత్సల్య స్కీం, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పిఎం కేర్ స్కీం, బేటీ బచావో బేటీ పడావో తదితర వివరాలు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సమీక్షలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జయలక్ష్మి, నోడల్ అధికారి వాసంతి, డిసిపిఓ శివ శంకర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా గ్రామ వార్డు సచివాలయం శాఖ పై జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి సుశీల దేవి సచివాలయం వ్యవస్థ పని విధానాన్ని వివరించగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ముంగిటకు పరిపాలన అందిస్తూ అనేక సేవలకు సచివాలయాలు కేంద్ర బిందువులా ఉన్నాయని, సమర్థవంతంగా సచివాలయం సిబ్బంది పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి అని అన్నారు. ఈ సమీక్షలో డిప్యూటీ సిఈఓ మరియు డిఎల్డిఓ ఆదిశేషా రెడ్డి, డిఎల్డిఓ లు వాణి, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం సూచనలు తప్పనిసరిగా పాటించాలి

- ఎలక్టోరల్ నమోదు, తొలగింపుల్లో ఎలాంటీ ఈఆర్ఓలు బాధ్యతగా వ్యవహరించాలి
- ఎన్నికల సన్నద్ధత సమీక్షలో అధికారులను ఆదేశించిన కలెక్టర్ లక్ష్మీషా

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఎలక్టోరల్ నమోదు, తొలగింపులు పై ఎలాంటి తప్పిదం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఈఆర్వోలు పూర్తి బాధ్యతగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం ఆదేశాలు, నిబంధనలను అనుసరించాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి. లక్ష్మీషా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం, విజయవాడ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు మరియు జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సాధారణ ఎన్నికల సన్నద్ధత, పలు అంశాలపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేయగా తిరుపతి జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తిరుపతి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీశ, జెసి శుభం బన్సల్, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్, డిఆర్ఓ పెంచల కిషోర్ తదితర సంబంధిత ఈఆర్వో లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ సూచనలు, ఎన్నికల విధులపై ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదన్నారు. ఎన్నికల సన్నద్ధతపై అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈఆర్ఓ లు, ఎఈఆర్ఓ లు, నోడల్ అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిఈఓ కు వివరిస్తూ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రశాంత



వాతావరణంలో, ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేలా అన్ని రకాలుగా చర్యలు చేపడుతున్నామని పలు వివరాలు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు ఈఆర్ఓ లతో జిల్లా కలెక్టర్ ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క సారి ఎన్నికలు కొత్తగా అప్రమత్తంగా బాధ్యతగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం నూతన మార్గదర్శకాలను అనుసరించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ నుండి సూచించిన హ్యాండ్ బుక్ లోని నిబంధనలు, మార్గదర్శకాలను తప్పక అనుసరించాలని సూచించారు. ఫారం 6 ప్రకారం ఓటర్ల జాబితాలో చేర్పులు ఉంటే 0.1 శాతం వరకు ఆర్ఓ పరిధిలో ఉంటుందని ఆపై ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేయాలని అన్నారు. అదేవిధంగా తీసివేతలకు సంబంధించి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేయాలని అన్నారు. త్వరితగతిన ఓటర్ పెండింగ్ అభ్యంతరాలను, పొరపాట్లను సవరించాలని సూచించారు. స్వీప్ కార్యక్రమాలు వేగవంతం చేసి ఓటరు నమోదు లో గ్యాప్ లేకుండా అర్హత గల ఓటరు నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ఉండేలా చూడాలని ర్యాంపు ఏర్పాటు, తగినంత మరుగుదొడ్లు నీటి వసతి తో ఉండాలి, త్రాగు నీటి ఏర్పాటు, ఎలక్ట్రిసిటీ సంబంధిత కనెక్టివిటీ సక్రమంగా ఉండాలని, ఫ్యాన్, రెండు డోర్ లు ఉండేలా, వెలుతురు ఉండేలా, ఫర్నీచర్ తగినంత ఉండేలా వెరిఫై చేసుకోవాలని, ఓటర్ ఫెసిలిటేశన్ సక్రమంగా ఉండాలి అని సూచించారు. సమస్యాత్మక, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన వాటిలో వెబ్ కాస్టింగ్, అవసరమైన చోట వీడియోగ్రఫీ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. చెక్ పోస్టులు ఏర్పాటు, స్టాటిక్ సర్వైవలేన్స్ టీమ్, వీడియో సర్వైవలేన్స్ టీమ్, వీడియో వ్యూయింగ్ టీమ్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, ఎంసిసి టీమ్, మైక్రో అబ్జర్వర్ తదితర టీమ్ లు ఏర్పాటు కొరకు ప్రణాళికలు సిద్ధం కావాలని సూచించారు. నియోజక వర్గాలలో ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లు, రిసెప్షన్ సెంటర్లు, ఈవిఎం లు భద్రపరిచే ఇంటీరియమ్ కేంద్రాలు మరియు కౌంటింగ్ కేంద్రాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాధారణ ఎన్నికల -2024 సన్నద్ధతపై

నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను సక్రమంగా బాధ్యతగా నిర్వర్తించాలని అన్నారు. ఈ సమీక్షలో ఈఆర్ఓ లు కోదండ రామిరెడ్డి, నిషాంత్ రెడ్డి, చంద్రముని, రవిశంకర్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు చంద్ర శేఖర్ నాయుడు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు, ఎలక్షన్ తహశీల్దార్ చంద్ర శేఖర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ



**గూడూరు( ప్రశ్న న్యూస్) :** ప్రగతి సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, లక్ష్మీదేవి దంపతుల 27వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం బాలాజీ నగర్లోని ప్రగతి సేవా సంస్థ కార్యాలయంలో వివాహ వార్షికోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం తిలక్ నగర్ లోని నిరుపేద మహిళలు పముజుల నిర్మలకి జీవనోపాధి నిమిత్తం కుట్టు మిషన్ బహుకరించారు. అలాగే 40 మంది మహిళలకు చీర, జాకెట్లు, వెజిటేబుల్ బిర్యానీ పంపిణీ చేశారు. అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, రమేష్, కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన్ రావు, పురందర్ రాజు, శ్రీనివాసులు, పీఆర్ గ్రానైట్ ప్రభాకర్, రాము, పూర్ణ చంద్ర, కుమార్ నాయుడు, రాజా, కోట వెంకటేశ్వర్లు, సుధీర్, శివకుమార్ రెడ్డి, పిల్లిల శీను, ఉదయ్ శేఖర్ రెడ్డి, మెడనూరు సురేష్ రెడ్డి, వెంకట కృష్ణయ్య, డీన్ శ్రీహరి,పోతిరెడ్డి పెంచలయ్య, సంచి ముని ప్రసాద్, శ్రీను, లక్ష్మణ, పురుషా, బుజ్జి, నాగరాజు, కృష్ణా రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాజీ కేంద్రమంత్రి చింతా రాక



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** మాజీ కేంద్ర సహాయ మంత్రి, తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్ శనివారం గూడూరులో పర్యటించనున్నారు. ఆ మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పంటా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ గూడూరు పట్టణంలో శనివారం ఉదయం మాజీ ఎంపీ పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు మాజీ కేంద్ర మంత్రి, చింతా మోహన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూల చంద్ర శేఖర్, సూళ్లూరుపేట టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చందనమూడి శివ, జనరల్ సెక్రటరీ శ్రీ వెంకటయ్య, నాయుడుపేట టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నాగూర్, రేణిగుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు రావణ్, తిరుపతి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తేజోవతి కాంగ్రెస్ నాయకులు పాల్గొంటారని తెలిపారు. గూడూరు నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

## యువత టీడీపీకి మద్దతివ్వడం శుభపరిణామం : మాజీ ఎమ్మెల్యే



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటులో యువత అత్యధిక ప్రాధాన్యత కలిగి ఉంటారని, అలాంటి యువత తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గుచూపడం శుభపరిణామమని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మాయాబజార్ ప్రాంతానికి చెందిన సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలను నిలపాలన్నా, కూలదోయాలన్నా యువత చేతిలో ఉంటుందన్నారు. అలాంటి యువత పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించగలిగామన్నారు. పార్టీ అధికారంలోకి వస్తె యువతకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గ్రావెల్ దందా.. పట్టించునే నాధుడెవరు?

***ఓజిలి మండలం లోని మాచవరం గ్రామంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలను అడ్డుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కంచే చేనును మేసిందన్న చందంగా అధికార పార్టీ నాయకులే ప్రభుత్వ అవసరాల పేరుతో ఎవరికీ అనుమానం రాకుండా గ్రావెల్‌ను అమ్ముకుంటూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయం మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులకు తెలిసినప్పటికీ అక్రమార్కులకు వైసీపీ ప్రజాప్రతినిధులు అండగా వుండడంతో చూసీచూడనట్టుగా వదిలేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఓజిలి మండలం లో గ్రావెల్ తవ్వకాలకు ఎక్కడా అనుమలు లేవని ఒకవైపు గనుల శాఖ అధికారులు చెబుతుండగా.. కొంతమంది వైసీపీ నాయకులు మాత్రం తమకు అనుమతులు ఉన్నాయంటూ ప్రభుత్వ భూములు, కొండవాలు ప్రదేశాల్లో గావెల్ తవ్వి తరలించుకుపోతున్నారు.***

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** కొండను తవ్వి భారీ స్థాయిలో గ్రావెల్ తరలించుకుపోతున్నా అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది.ఓజిలి మండలం లోని మాచవరం తిప్ప సమీప ప్రాంతంలోని కొంతమంది అక్రమార్కులకు బెదురులేదు.దెబ్బకు తిరుగులేదు అన్నచందంగా అక్రమ గ్రావెల్ తోలకాలు చేస్తున్నారని మండల ప్రజలు అంటున్నారు . ఆ ప్రాంతంలో అక్రమార్కులు పట్టపగలు అందరరూ చూస్తుండగానే గ్రావెల్ ను తోడేస్తున్నారని చుట్టూ స్థానికులు వాపోతున్నారు. అధికారుల అనుమతులతో పనిలేదనే విధంగా అక్రమార్కులు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమార్కులు అక్రమంగా గ్రావెల్ ను అందినకాడికి దోచుకుంటూ కొన్ని కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని పలువురు తెలుపుతున్నారు.

పట్టపగలే అక్రమంగా గ్రావెల్ దందా జరుగుతున్నా.. అధికారులు నిమ్మకునిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. గ్రావెల్ దందా పెద్ద ఎత్తున జరుగుతున్నా.. ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని గ్రామ ప్రజలు మాట్లాడుతున్నారు. అక్రమార్కులు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి అధికారులు ఏ మాత్రం పనిచేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ సంపదను అక్రమార్కులు కొల్లగొడుతున్నా పట్టించుకున్న నాధుడే కరువయ్యారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఈ దందా గురించి పత్రికా విలేకరులు పత్రికల్లో ప్రచురిస్తే తమకు ఏం భయంలేదని, అధికారులే తోడుగా ఉన్నారనే విధంగా అక్రమార్కులు వ్యవహరిస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. అక్రమార్కులతో అధికారులే చేతులు కలిపితే ఈ అక్రమ గ్రావెల్ దందాను ఆపేదెవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమంగా గ్రావెల్ తోలకాలు చేస్తున్నవారిపై పీడి యాక్ట్ కేసు నమోదు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఓజిలి తాసిల్దార్ వివరణకై ఫోన్లో సంప్రదించగా తాసిల్దార్ స్పందించలేదు.

## అర్చకులు పురోహితులకు పంచాంగముల వితరణ



**వాకాడు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కందుకూరు మండలం కొండముడుసుపాలెం శ్రీ చెన్నకేశవస్వామి కళ్యాణ మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు వాకాణి శ్రీనివాసాచార్యులు,సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు చేతుల మీదుగా 50 మంది అర్చకులు,పురోహితులకు రామిరెడ్డి మధుకిరణ్ రెడ్డి, రావులకొల్లు పరాంకుశం సత్యనారాయణచార్యులు కుమారులు రావులకొల్లు పరాంకుశం పూర్ణానందబాబు, ప్రసాద్ బాబుల ఆర్థిక సౌజన్యంతో పదివేల రూపాయల విలువ చేసే పంచాంగముల వితరణ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కందుకూరు కిషోర్ కుమార్ ఆచార్యులు మాట్లాడుతూ ధార్మిక జీవితంలో ప్రతినిత్యం ఉపయోగపడే ఎంతో విలువైన తిరుమల తిరుపతి దేవస్థానముల ఆస్థాన సిద్ధాంతి, శ్రీశైల ఆస్థాన సిద్ధాంతిల శ్రీ క్రోధి నామ సంవత్సరం రెండు పంచాంగములను తమ ప్రాంతంలోని అర్చకులు,పురోహితులకు శ్రమకోర్చి ఇచ్చినందుకు దాతలకు ప్రతినిధులకు ధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో మద్దాలి సుబ్బయ్య, మహాదేవపురం ప్రసాద్, శ్రీరామగిరి ప్రసాద్, శింగంపల్లి నరసింహారావు, కోవూరు రమణ, గణపతిరాజు నాగరాజు, కోదండం తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ గూటికి 300 మంది యువత





**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గూడూరు పట్టణ మాజీ కౌన్సిలర్ గుండాల భారతి ఆధ్వర్యంలో 300 మంది యువత టీడీపీలో చేరారు. శుక్రవారం గూడూరు అశోక్ నగర్లో ముఖ్య నాయకుల అధ్యక్షతన పార్టీ కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పార్టీలోకి యువకులను ఆహ్వానించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీలో చేరిన ముఖ్య నాయకులలో సుబ్రహ్మణ్యం, లోకేష్, శివకుమార్, మురళి, సాయి తేజ, నాని, వెంకీ, మహేష్, హక్కి, సన్నీ, ప్రసన్న కుమార్, సాయి ఉన్నారు.

# అప్పుడో లెక్క..ఇప్పుడో లెక్క

**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన.బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం.నెల్లూరులో దిగ్విజయంగా కొనసాగుతోంది.ఈ కార్యక్రమంతో మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రజల్లోకి దూసుకెళుతున్నారు.సిటీ నియోజకవర్గంలోని 28 డివిజన్లలోని ప్రతీ గడప తొక్కి.ప్రజలు, నిరుపేదల కష్టాలు.బాధలు.యోగక్షేమాలు తెలుసుకుంటున్నారు. ఆయన డివిజన్ కెళ్లినా.ప్రజలు బ్రహ్మరథం పడుతూ.అభివృద్ధి అంటే నారాయణ.నారాయణ అంటే అభివృద్ధి అంటూ.ప్రజలే చెబుతుండడంతో ఆయనలో మరింత ఉత్సాహం పెరిగింది. రోజు రోజుకి గెలుపుపై ధీమా పెరుగుతుండడంతో.నెల్లూరు సిటీ వైసీపీ నాయకుల్లో భయం స్టార్ట్ అయ్యింది. -అధికార పార్టీలో వణుకు పుట్టిస్తోన్న నారాయణుడు 2014 నుంచి 2019 వరకు.పొంగూరు నారాయణ మంత్రిగా ఉన్న పని చేసినప్పటి నుంచి అభివృద్ధి, ప్రజల సంక్షేమం తప్ప మరో ఆలోచన లేదు.ఈ క్రమంలోనే నెల్లూరు సిటీని వేల కోట్ల రూపాయలతో ఎంతో అభివృద్ధి చేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం 2019 నుంచి 2024 వరకు నెల్లూరు సిటీ అభివృద్ధిని పూర్తిగా మరచిపోయింది. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి నేటి వరకు ప్రజలపై అనేక భారాలు మోపడం తప్ప.వారిని ఆదుకున్న పాపాన పోలేదన్న విమర్శలు వినిపిస్తూనే ఉన్నాయి. అదే విధంగా. 2014లో నిరుపేదల కోసం టీడీపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన టిడ్కో ఇళ్లను.గత ఐదేళ్లుగా ప్రజలకి ఇవ్వకుండా.జగన్ సర్కార్ నట్టేట ముంచేసిందని లబ్ధిదారులే లబోదిబోమంటున్నారు. బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో. పర్యటిస్తున్న నారాయణకి.ప్రజలు తమ సమస్యలన్నింటిని చెప్పుకొంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా బతుకులు మారుతాయి.ఒక్క ఛాన్స్ అంటే అవకాశం ఇచ్చాం సార్.మా బతుకులు మారడం కాదు కదా.చిన్నాభిన్నమైపోయాయి సార్.మళ్లీ మీరు వస్తేనే మా బతుకులు మారుతాయి సార్ వారి బాధల్ని నారాయణకి చెప్పుకోవడంతో ఆయన చలించిపోయారు. మీరెవరూ అధైర్య పడొద్దు.2024లో వచ్చేది మన ప్రభుత్వమే...మీ బతుకులన్నీ మారుతాయని.మీకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని వారికి నారాయణ కొండంత ధైర్యాన్ని ఇస్తున్నారు.

**అప్పుడో లెక్కఇప్పుడో లెక్క :** మొన్నటి వరకు.నారాయణ ఎక్కడకెళ్లినా...ప్రభుత్వం మీద కానీ.నాయకుల మీద కానీ.అధికారుల మీద కానీ.విమర్శలు చేసిన దాఖలాలు లేవు. కానీ...వైసీపీ అరాచక పాలనలో ప్రజలు పడుతున్న బాధలు, కష్టాలను చూసిన ఆయన.తన ప్రసంగాల్లో స్వరం మార్చారు. రాష్ట్రాన్ని జగన్ సర్వ నాశనం చేశాడంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు సంధించారు. గత ఐదేళ్లుగా నెల్లూరు సిటీని ఎమ్మెల్యే గాలికి వదిలేశాడని ఆరోపించారు. రోజు రోజుకి గెలుపుపై అంచనాలు పెరుగుతుండడంతో.ఆయన స్పీచ్‌లో మరింత స్పీడ్ పెంచారు. వైసీపీ ప్రభుత్వంపై నారాయణ చేస్తోన్న ఘాటైన విమర్శలతో.అటు జగన్ లోనూ.ఇటు వైసీపీ నేతల్లోనూ.భయం మొదలైంది అని ప్రజలు అంటున్నారు.

## నారా భువనేశ్వరి నిమర్యాదపూర్వకంగా కలిసి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డా॥ మస్తాన్ యాదవ్





**వెంకటగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నారా భువనేశ్వరి ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్ .తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుఇ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో మరణించిన కుటుంబాలను నిజం గెలవాలని కార్యక్రమంలో భాగంగా నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం నెల్లూరు జిల్లా,కలువాయి మండలానికి చెందిన బొలిగార్ల చెన్నయ్య,రాపూరు మండలం సనాయపాలెం గ్రామానికి చెందిన ,సన్నిబోయిన కృష్ణయ్య వారి ఇద్దరు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కలిపించి వారి కుటుంబ సభ్యులకు 3 లక్షలు ఆర్థిక సహాయం అధిక సహాయం అందించారు. పార్టీ ఎప్పుడూ తమకు అండగా ఉంటుందని ఆబూ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్ గ పాల్గొని నారా భువనేశ్వరి అమ్మ నిమర్యాదపూర్వకంగా కలిసి మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించినందుకు ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, డాక్టర్ మస్తాన్ యాదవ్ స్నేహితులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్రాంత హెడ్ కానిస్టేబుల్ షేక్.కరీం సాహెబ్ కు ఘన సన్మానం



**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** క్రైమ్ బ్రాంచ్ నాయుడుపేటలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన హెడ్ కానిస్టేబుల్ షేక్ కరీమ్ సాహెబ్ కు శుక్రవారం ఘన సన్మానం జరిగింది. నాయుడుపేట పట్టణంలోని డిఎస్ఆర్ కళ్యాణమండపంలో నాయుడుపేట సీఐ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, పోలీసులు విశ్రాంత హెడ్ కానిస్టేబుల్ కరీం సాహెబ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరీం సాహెబ్ దంపతులకు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కరీం సాహెబ్ వృత్తి పట్ల అంకితభావంతో నిజాయితీగా చేసిన సేవలను పలువురు కొనియాడారు.క్రైమ్ బ్రాంచ్ లో రియల్ పోలీసుగా సేవలందించి,అవార్డులు, రివార్డులు సొంతం చేసుకున్న కరీం సాహెబ్ ఆదర్శప్రాయుడని కొనియాడారు.ఉన్నతాధికారుల ఆదేశాలు పాటిస్తూ,విధి నిర్వహణలో ఎలాంటి ఒత్తిడిళ్ళకు లోను కాకుండా,కేసుల పరిష్కారంలో ప్రతిభ కనబరిచి వందకు పైగా అవార్డులు సొంతం చేసుకుని చరిత్ర సృష్టించారన్నారు.1992 నుంచి క్రైమ్ డిపార్ట్మెంట్లో విధి నిర్వహణలో మచ్చలేని మనిషిగా ఎస్పీల దగ్గర మన్ననలు పొందారన్నారు. క్రియా బ్యాంకు దోపిడీ కేసులో దొంగలను పట్టుకుని,రికవరీ చేయడంలో ఆయన తెగువ అనన్య సామాన్యమన్నారు. వివిధ చోరీ కేసులలో పరిష్కారం చూపి నాయుడుపేట ఆర్యవైశ్య సంఘం,గూడూరు లైన్స్ క్లబ్ వారి మన్ననలు పొంది ఉత్తమ పోలీస్ అధికారిగా ప్రశంసలు అందుకుని,చదలవాడ ట్రస్ట్ ద్వారా బెస్ట్ కానిస్టేబుల్ అవార్డులను సొంతం చేసుకున్నారన్నారు. నాయుడుపేట పోలీస్ స్టేషన్లో ప్రస్తుతం క్రైమ్ బ్రాంచ్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న షేక్ కరీం సాహెబ్ అంతర్రాష్ట్ర ముఠా దొంగలను పట్టుకుని,రికవరీ చేయడంలో చూపిన తెగువకు ఎస్పీ పి. పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఘనత ఆయనదేనన్నారు. కష్టజీవిగా,రైతుబిడ్డగా తనదైన ముద్ర వేసుకుని రాణిస్తున్న కరీం సాహెబ్ తీరు అందరికీ ఆదర్శమన్నారు. ఆయన సేవలను కొనియాడిన పలువురు షేక్ కరీం సాహెబ్,షేక్ సలీమా దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి,సత్కరించి,శేష జీవితం ప్రశాంతంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట సిఐ శ్రీనివాసులు రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, మాజీ ఎన్ టి సి బి డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, వైసిపి తిరుపతి జిల్లా కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్,ఎమ్మెల్యే సంజీవయ్య యువసేన అధ్యక్షులు పోట్లపూడి రాజేష్, కే గోపాల్ రెడ్డి,కరీం సాహెబ్ పెద్ద కుమారుడు షేక్ సిరాజ్. సాఫ్ట్వేర్ ఇంజనీర్ బెంగళూరు, రెండవ కుమారుడు డాక్టర్ ఆర్తో ఎంబిబిఎస్ పీజీ నెల్లూరు నారాయణ,తమ్ముడు షేక్ నజీర్ బాషా నేటి దినపత్రిక సూర్య ఉమ్మడి నెల్లూరు జిల్లా బ్రాంచ్ మేనేజర్, పలువురు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.